కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : సోమవారం, 13 మే 2024

సంపుటి: 14, సంచిక: 38, పేజీలు 6, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

మోడీ నామినేషన్‌కు... బాబుకు ఆహ్వానం

అమరావతి మే 12(నిఘా న్యూస్): ప్రధాని మోదీ మే 14న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్ సభ స్థానానికి నామినేషన్ సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమిలోని ప్రధాన పార్టీల నేతలను మోదీ ఆహ్వానించారు. ఇందులో భాగంగా తన నామినేషన్ కార్యక్రమానికి రావాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి మిగతా2లో..

రోడ్డు ప్రమాదంలో... సీరియల్ నటి పవిత్ర మృతి

కర్నూలు మే 12(నిఘా న్యూస్): తెలుగు సీరియల్ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. సీరియల్ నటి పవిత్ర జయరామ్ కారు ప్రమాదంలో మరణించారు. ఈ ఉదయం ఆమె ప్రయాణిస్తున్న కారు కర్నూలు వద్ద బస్సు ఢీ మిగతా2లో..

నేడు నాలుగో విడత... ఎన్నికల పోలింగ్

పది రాష్ట్రాలలో 96 స్థానాలకు ఎన్నిక

ఎపిలో 25, తెలంగాణలో 17 స్థానాలకు పోటీ

ఎంపి ఎన్నికలతో పాటే ఎపిలో అసెంబ్లీ ఎన్నికలు

భారీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ మే 12(నిఘా న్యూస్): దేశ వ్యాప్తంగా సోమవారం సార్వత్రిక ఎన్నికల నాలుగో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం అయింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం భద్రతా ఏర్పాట్లు చేసింది. నాలుగో విడతలో ఏపీ, తెలంగాణ సహా మొత్తం 10 రాష్ట్రాల్లో నేడు పోలింగ్ జరగనుంది. నాలుగో విడతలో 96 స్థానాల్లో పోలింగ్ జరుగుతోంది. ఏపీ(25), తెలంగాణ (17), బిహార్(5), ఝార్ఖండ్(4), మధ్యప్రదేశ్(8), మహారాష్ట్ర(11), ఒడిశా(4), యూపీ(13), ప.బెంగాల్(8), జమ్ముకశ్మీర్(1) స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. లోక్‌సభతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఇదే విడతలో పోలింగ్ నిర్వహించడం తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇక దేశ వ్యాప్తంగా పలు మిగతా2లో..

కొరియా గ్రామ ఓటర్లకు... ఇద్దరు ఎంపీలు ఇద్దరు ఎమ్మెల్యేలు

ఉదయం ఒడిస్సాలో, మధ్యాహ్నం ఆంధ్రాలో ఓటు హక్కు వినియోగం

ఒడిశా, ఆంధ్ర రాష్ట్రాల మధ్య వివాదాస్పద గ్రామాలు

కొరియా గ్రామంలో ఇరు రాష్ట్రాల పోలింగ్ బూత్‌లు ఏర్పాటు

02

మోడీకి ధీటుగా... కేజ్రీవాల్ కీ గ్యారెంటీ

దేశవ్యాప్తంగా ఉచిత కరెంటు విద్య, వైద్యం

కేజ్రీవాల్ కీ గ్యారెంటీ పేరిట 10 హామీలు

భాజపా ఇప్పటి వరకు ఏ గ్యారెంటీని నెరవేర్చ లేక పోయింది

ఇండియా కూటమి అధికారంలోకి వస్తే హామీల అమలు

అయితే కూటమి పక్షాలతో హామీల అమలు చర్చించలేదు

ఢిల్లీకి పూర్తిస్థాయిలో రాష్ట్ర హోదా

న్యూఢిల్లీ మే 12 (నిఘా న్యూస్): బెయిల్ పై బయటకొచ్చి ఎన్నికల ప్రచారంలో నిమగ్నమైన ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం కీలక ప్రకటనలు చేశారు. భాజపా 'మోదీ కీ గ్యారంటీ' తరహాలోనే 'కేజ్రీవాల్ కీ గ్యారంటీ' పేరిట 10 హామీలను ప్రకటించారు. వీటిలో 24 గంటల ఉచిత విద్యుత్తు, వైద్యం వంటివి ఉన్నాయి. ఇప్పుడు ప్రజలు 'మోదీ కీ గ్యారంటీ', 'కేజ్రీవాల్‌కీ గ్యారంటీ'ల్లో ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు. భాజపా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. తన గ్యారంటీలకు మాత్రం మార్కెట్‌లో మంచి బ్రాండ్ ఉందని వ్యాఖ్యానించారు. తాను హామీ ఇస్తే అది ఖచ్చితంగా మిగతా2లో..

"చైనా అధీనం నుంచి భారత భూభాగాన్ని విడిపించడం, అగ్నివీర్ పథకాన్ని తొలగించడం, జీఎస్‌టీ వ్యవస్థ సరళీకరణ వంటి అంశాలు తమ గ్యారెంటీల్లో ఉన్నాయన్న కేజ్రీ వాల్"

ఎపిలో జగన్, బాబు... భవితవ్యంపై నేడు ఓటర్ల తీర్పు

డబ్బులు పంచడమే పాలనగా భావించిన జగన్

ఏపీలో మాఫియా రాజ్యం అంటూ చంద్రబాబు ప్రచారం

175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు పోటీ

సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

అమరావతి మే12 (నిఘా న్యూస్): సార్వత్రిక ఎన్నికల సమరంలో అసలు ఘట్టం నేడు ఆవిష్కృతం కానుంది. ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ నేడు పోలింగ్ జరుగనుంది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు పోటీ జరుగనుండగా ఎపిలో 25 స్థానాలకు పోటీ జరుగుతోంది. ఇక ఎపిలో 175 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రి 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. ఈ మేరకు పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రితో ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రత్యేక బస్సుల్లో భారీ భద్రత మధ్య వీరిని చేరవేశారు. వానలు పడతాయన్న సమచారంతో ఇసి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక ప్రధానంగా ఎపిలో అధికారం ఎవరిదనేది ప్రజలు నిర్ణయించబోతున్నారు. అటు టిడిపి కూటమి మిగతా2లో..

ఈసారి యువరాజు వయసు కన్నా... కాంగ్రెస్‌కు తక్కువ సీట్లే వస్తాయి

సందేశ్‌ఖాలీలో మహిళలపై టీఎంసీ నాయకుల లైంగిక వేధింపులు

బెంగాల్‌లో హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా మారారు

కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ సెటైర్లు

పశ్చిమ బెంగాల్ మే 12 (నిఘా న్యూస్): పశ్చిమ బెంగాల్‌లో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీలపై విరుచుకుపడ్డారు. సందేశ్‌ఖాలీలో టీఎంసీ నాయకులు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, ఇప్పుడు ఆ పార్టీ గుండాలు మిగతా2లో..



గాలివాన బీభత్సంపై రేవంత్ సమీక్ష

పిడుగు పాటుకు తండ్రీ కొడుకుల మృతి

వాతావరణశాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తత

02

నంద్యాల ఎస్పీపై చర్యలు

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

అల్లు అర్జున్ పర్యటనలో ఉదాసీనతపై ఆగ్రహం

అమరావతి మే12(నిఘా న్యూస్): నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డిపై చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల కోడ్ అమల్లో విఫలమైన ఎస్పీపై ఛార్జెస్ ఫైల్ చేయాలని ఈసీ ఆదేశించింది. ఎస్పీతో పాటు ఎస్‌డీపీవో రవీంద్ర నాథ్‌రెడ్డి, సీఐ రాజారెడ్డిపైనా శాఖాపరమైన విచారణ జరపాలని డీజీపీకి ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు మిగతా2లో..

సెంట్రల్ వర్సిటీలో... ఫుట్ బాల్ ఆడిన రేవంత్

02

పాక్ ఆక్రమిత... కాశ్మీర్ ముమ్మాటికి భారత్‌దే

అణు బాంబులకు రాహుల్ భయపడతారేమోగానీ బిజెపి భయపడదు

ఏళ్ల తరబడి కాంగ్రెస్ కుటుంబాన్ని రాయ్ బరేలి ప్రజలు గెలిపించారు

ఏనాడు వారి కష్టసుఖాలను పట్టించుకున్న పాపాన పోలేదు

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

02

తెలంగాణలో... డబుల్ డిజిట్‌పై కన్నేసిన కాంగ్రెస్ బిజెపి

నేడు లోక్‌సభ సమరం

17 స్థానాలకు హోరాహోరీ పోటీ

ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం

పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది

భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఇసి

హైదరాబాద్,మే 12(నిఘా న్యూస్) తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సత్తా చాటాలని బిజెపి చూస్తోంది. 400 సీట్ల టార్గెట్‌లో కనీసం ఏడెనిమిది సీట్లు సాధించాలన్న పట్టుదలతో ప్రచారం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం ఈ ఎన్నికల్లో విశేషం. అలాగే నడ్డా, అమిత్ షాతో పాటు ఇతర రాష్ట్రాల సిఎంలు కూడా ప్రచారంలో పాల్గొన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో మిగతా2లో..

రోడ్డు ప్రమాదంలో... సీరియల్ నటి పవిత్ర మృతి

(మొదటిపేజీ తరువాయి)

కొట్టింది. ఈ ప్రమాదంలో పవిత్ర జయరాం అక్కడికక్కడే మరణించినట్టు సమాచారం. ప్రమాద సమయంలో కారులో పవిత్ర తోపాటు ఆమె కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని తెలుస్తుంది. ఇక పవిత్ర జయరామ్ విషయానికి వస్తే కన్నడ ఇండస్ట్రీకి చెందిన ఆమె రోబో ఫ్యామిలీ అనే సీరియల్ ద్వారా బుల్లితెరకు పరిచయమయ్యారు. అలా కన్నడలో ఎన్నో సీరియల్స్ లో నటించిన ఆమె త్రినయని సీరియల్ తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఈ సీరియల్లో తిలోత్తమ పాత్ర ద్వారా తెలుగు ప్రేక్షకులను సైతం అలరించారు. ఇక పవిత్ర జయరామ్ మరణవార్తతో పరిశ్రమలో విషాదం నెలకొంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఇండస్ట్రీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

మోడీ నామినేషన్‌కు... బాబుకు ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

మోదీ ఆహ్వానం పంపించారు. ఈ క్రమంలో చంద్రబాబు మంగళవారం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో వారణాసి వెళ్తారు. మోదీ నామినేషన్ సమర్పణ కార్యక్రమ అనంతరం ఎన్డీఏ పక్షాలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాబు మాట్లాడతారు. అనంతరం అదే రోజు సాయంత్రం విజయవాడకు చేరుకుంటారు.

నేడు నాలుగో విడత... ఎన్నికల పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో కీలక నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ విడతలో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోటీ చేస్తున్న కన్నౌజ్ నియోజకవర్గంలో పోలింగ్ జరుగుతోంది. బీజేపీకి కంచుకోటగా ఉన్న ఉత్తరప్రదేశ్ లో కన్నౌజ్‌తో పాటు షాజహాన్‌పూర్, ఖేరీ, ధౌరహర, సీతాపూర్, హర్దోయి, మిస్రిఖ్, ఉన్నావ్, ఫరూఖాబాద్, ఎటా, కాన్పూర్, అక్బర్‌పూర్, బహైచ్ నియోజవర్గాల్లో రేపు ఎన్నికలు నిర్వహించనున్నారు. 4వ విడతలో పోటీలో ఉన్న ప్రముఖుల్లో అఖిలేష్‌తో పాటు టీఎంసీ నేతలు మహువా మొయిత్ర వెస్ట్ బెంగాల్ కృష్ణనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. అలాగే తృణముల్ కాంగ్రెస్ నేత శత్రుఘ్న సిన్హా ఆసన్సోల్ నుంచి పోటీ చేస్తున్నారు. బీజేపీ ముఖ్య నేతలు గిరిరాజ్ సింగ్ బీహార్‌లోని బేగుసరాయి నియోజకవర్గంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఝార్ఖండ్ నుంచి ఖుంటి నియోజకవర్గంలో అర్జున్ ముండా పోటీ చేస్తున్నారు. మూడో విడతలో అధికారంలో ఉన్న అమిత్ షా వంటి అగ్రనేతలు బరిలో నిలిస్తే ఇప్పుడు ప్రతిపక్షంలోని ముఖ్యనేతలు ఎన్నికల్లో పోటీ చేయడంతో ఆసక్తిగా మారింది.

ఈసారి యువరాజు వయసు కన్నా... కాంగ్రెస్ కు తక్కువ సీట్లే వస్తాయి

(మొదటిపేజీ తరువాయి)

వారిని బెదిరిస్తున్నారని మోడీ ఆరోపించారు. రాహుల్ గాంధీ 53 ఏళ్ల వయసును ప్రస్తావిస్తూ ఈ సారి కాంగ్రెస్ పార్టీకి యువరాజు వయసు కన్నా తక్కువ సీట్లే వస్తాయని అన్నారు. నార్ 24 పరగణాస్ జిల్లాలోని బరాక్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ టీఎంసీ పాలనలో రాష్ట్రంలోని హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా మారారని ప్రధాని మోడీ ఆరోపించారు. మోడీ ఉన్నంత వరకు సీఏఏ చట్టాన్ని రద్దు చేయలేరని అన్నారు. సందేశ్‌ఖాలీలో మహిళలపై టీఎంసీ ఏం చేసిందో మనమందరం చూశాం, ప్రధాన నిందితుడు షేక్ షాజహాన్ పేరు చెప్పి టీఎంసీ గుండాలు ఇప్పుడు మహిళల్ని బెదిరిస్తున్నారని ప్రధాని ఆరోపించారు. టీఎంసీ పాలనలో బెంగాల్ అవినీతికి కేంద్రంగా మారిందని, బాంబుల తయారీ కుటీర పరిశ్రమగా మారిందని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల ముందు రాష్ట్ర పాలన యంత్రాంగం లొంగిపోయిందని అన్నారు.

బెంగాల్‌లో ఓటు బ్యాంకు రాజకీయాల ముందు శ్రీరాముడి పేరు చెప్పకోలేమని అన్నారు. టీఎంసీ పాలనలో బెంగాల్ హిందువుల పరిస్థితి ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చబడ్డారని ఆయన అన్నారు. హుగ్లీలో జరిగి మరో ర్యాలీలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం ఆల్ టైం కనిష్ట స్థాయికి చేరుతుందని ప్రధాని అన్నారు. రామ మందిర నిర్మాణం తర్వాత ఆ పార్టీకి నిద్ర కరువైందని, రామ మందిరాన్ని కూడా బహిష్కరించారని, రామ మందిరం కోసం 500 ఏళ్ల పోరాటం చేసిన మన పూర్వీకుల ఆత్మలు ఈ కాంగ్రెస్, టీఎంసీల చేష్టల్ని చూస్తున్నారని, మీ పూర్వీకులు త్యాగాన్ని అవమానించొద్దని ప్రధాని మోడీ అన్నారు. రాముడిని బహిష్కరించడం బెంగాల్ సంస్కృతి కాదని చెప్పారు.

నంద్యాల ఎస్పీపై చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులపై తీసుకున్న చర్యల వివరాలను ఆదివారం రాత్రి 7 గంటల్లోపు తెలియజేయాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. సినీనటుడు అల్లు అర్జున్ నంద్యాల పర్యటనకు సంబంధించి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఈసీ తెలిపింది. ఆయన్ను చూసేందుకు భారీగా అభిమానులు గుమికూడారని, 144 సెక్షన్ అమలులో ఉన్నా జనాలను నియంత్రించటంతో పోలీసులు విఫలమయ్యారని ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లు అర్జున్‌పై ఇప్పటికే కేసు నమోదైందని తెలిపింది. నంద్యాలలో సినీ నటుడు అల్లు అర్జున్ పర్యటన వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఆయన పర్యటనకు రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతులు ఇవ్వలేదు. నంద్యాల ఎమ్మెల్యే, వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి శనివారం ఉదయం అల్పాహారానికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు వ్యూహాత్మకంగా పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయనను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులు లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉండగా ఇంచుమించు అదే సమయంలో హీరో అర్జున్ పర్యటన ఉండటంతో జిల్లా కేంద్రంలో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై ఫిర్యాదులు అందడంతో ఎన్నికల సంఘం స్పందించింది.

సెంట్రల్ వర్సిటీలో... ఫుట్ బాల్ ఆడిన రేవంత్

హైదరాబాద్ మే 12(నిఘా న్యూస్): ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసిపోయింది. కొద్ది నెలలుగా ప్రచారంలో రోజుకు పలు ప్రాంతాలు తిరుగుతూ క్షణం తీరిక లేకుండా గడిపిన రాజకీయ నాయకులు కాస్త ఊరట పొందుతున్నారు. వీరిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సరదాగా ఫుట్ బాల్ ఆడారు. ఆట మధ్యలో షూ పాడైపోతే షూ లేకుండనే సీఎం ఫుట్ బాల్ ఆడారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హెచ్‌సీయూ విద్యార్థులు తదితరులు సీఎంతో పాటు ఫుట్ బాల్ ఆడారు. ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కి సీఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏం ఏ ఫహీం, టీ శాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి ఇతరులు హాజరయ్యారు.

మోడీకి ధీటుగా... కేజ్రీవాల్‌కి గ్యారెంటీ

(మొదటిపేజీ తరువాయి)

అమలవుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తమ హామీలను అమలు చేస్తామని కేజ్రీవాల్ తెలిపారు. అయితే, తన ప్రతిపాదనలను కూటమి భాగస్వామ్య పక్షాలతో చర్చించలేదని వెల్లడించారు. కానీ, వీటిని అమలు చేసేలా ఆప్ తరఫున ఒత్తిడి తెస్తామని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు 'కనీస మద్దతు ధర' ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే దిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కూడా తమ హామీల్లో ఒకటని తెలిపారు. చైనా అధీనం నుంచి భారత భూభాగాన్ని విడిపించడం, అగ్నివీర్ పథకాన్ని తొలగించడం, జీఎస్‌టీ వ్యవస్థ సరళీకరణ వంటి అంశాలు కూడా తమ గ్యారంటీల్లో ఉన్నాయని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను సంస్కరిస్తామని కేజ్రీవాల్ అన్నారు. అందరికీ మెరుగైన విద్య అందజేస్తామని తెలిపారు. అందుకు రూ.5 లక్షల కోట్లు అవసరమని పేర్కొన్నారు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే తరహాలో మెరుగైన వైద్యారోగ్యానికి సైతం రూ.5 లక్షల కోట్లు వెచ్చిస్తామని తెలిపారు. దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందుతుందని హామీ ఇచ్చారు. బీమా ఆధారంగా చికిత్స అందజేసే విధానం ఒక పెద్ద కుంభకోణమని ఆరోపించారు. మరోవైపు నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు.

దిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయనకు సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం కావాలని.. సీఎం హోదాలో ఫైళ్లపై సంతకాలు చేయొద్దని షరతు విధించింది. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే ఆయన ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈసారి కచ్చితంగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందులో ఆప్ భాగస్వామ్యపక్షంగా ఉంటుందని తెలిపారు.

కొరియా గ్రామ ఓటర్లకు... ఇద్దరు ఎంపీలు ఇద్దరు ఎమ్మెల్యేలు

శ్రీకాకుళం మే 12 (నిఘా న్యూస్): ఒడిశా, ఆంధ్ర రాష్ట్రాల వివాదాస్పద కొరియా గ్రామాల గిరిజనులు సోమవారం జరగబోయే ఎన్నికల్లో రెండు చోట్ల తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇక్కడి 21 గ్రామాల గిరిజనులకు రెండు రాష్ట్రాల్లోనూ ఓట్లున్నాయి. ఇరు రాష్ట్రాల అంగీకారంతోనే కొన్ని దశాబ్దాలుగా రెండేసి ఓట్లు వేస్తున్నారు. కొరాపుట్ జిల్లా పొట్టంగి సమితిలో కొరియా పంచాయతీ ఉంది. ఈ ప్రాంతం ఒడిశా రికార్డుల్లో, ఆంధ్రాలోని మన్యం జిల్లా సాలూరు మండలం రికార్డుల్లోనూ ఉంది.

మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ఒడిశా, ఆంధ్ర రాష్ట్రాలకు ఒకేరోజు ఉండడంతో ఇక్కడ పోలింగ్ నిర్వహణ కత్తి మీద సాములా మారింది. నాడు బ్రిటిష్ వారు చేసిన తప్పు కారణంగా ఇరు రాష్ట్రాల మధ్య ఈ గ్రామాలు కొన్ని దశాబ్దాలుగా వివాదంలో చిక్కుకున్నాయి. సుప్రీంకోర్టులో దీనికి సంబంధించిన కేసు ఇప్పటికీ నడుస్తూ ఉంది. 1996లో మధ్యంతర ఎన్నికల సమయంలో ఒడిశా, ఆంధ్ర రాష్ట్రాలకు ఒకేరోజు ఎన్నికలు జరగ్గా, అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. రెండు రాష్ట్రాలకు చెందిన కలెక్టర్ల పరస్పర చర్చలతో వేరే ఇంకులు ఉపయోగించడంతో గిరిజనులు రెండుచోట్ల ఓటు వేశారు. మళ్లీ ఇప్పుడు ఒకేరోజు పోలింగ్ జరగడంతో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఒడిశా అధికారులు ఆ గ్రామాల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఒడిశాలో గతంలో మాదిరి ఎక్కువ పోలింగ్ శాతం జరిగేలా చూస్తామని పొట్టంగి సమితి అధ్యక్షుడు సుకాంత్ కుమార్ పట్నాయక్ తెలిపారు.

ఇద్దరు ఎంపీలు.... ఇద్దరు ఎమ్మెల్యేలు

ఈ 21 గ్రామాల గిరిజనులకు ఇద్దరు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్యేలుంటారు. ఒడిశాలో కొరాపుట్ లోక్‌సభ, పొట్టంగి అసెంబ్లీ సెగ్మెంట్, ఆంధ్రాలోని అరకు లోక్‌సభతోపాటు సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొరియా గ్రామాలున్నాయి. అరకు లోక్‌సభ స్థానం నుంచి 13 మంది, సాలూరు ఎమ్మెల్యే స్థానానికి ముగ్గురు, కొరాపుట్ లోక్‌సభ స్థానం నుంచి 10 మంది, పొట్టంగి నియోజకవర్గంలో 9 మంది పోటీ చేస్తున్నారు. ఆంధ్రా నుంచి 2,554 మంది ఓటర్ల కోసం నేరేడివలస, శిఖ పరుపు, కుర్‌కుటిల్లో, ఒడిశా నుంచి 5,502 మంది ఓటర్ల కోసం కొరియా, గంజాయి పొద్రా, పట్టు చెన్నేరు, మద్కర్, నేరేడి వలస, రణసింగ్, టొపొద్ర, గల్లిగబ్దర్, గేమెల్ పోద్రాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

రెండు రాష్ట్రాల ద్వారా ప్రయోజనం

రెండు రాష్ట్రాల నుంచి ప్రయోజనం పొందుతున్నాం. అందుకే రెండు రాష్ట్రాల్లోనూ ఓటు హక్కు వినియోగించుకుంటా. ఎవరు అడ్డుకున్నా ఓట్లు వేసే తీరుతాం.

ఉదయం ఒడిశాలో.. మధ్యాహ్నం ఆంధ్రాలో

సోమవారం జరగబోయే ఎన్నికల్లో రెండు రాష్ట్రాల పోలింగ్‌లో పాల్గొంటాం. ఉదయం ఒడిశాలో, మధ్యాహ్నం ఆంధ్రాలో ఓట్లు వేస్తాం. తరతరాలుగా ఈ విధానం కొనసాగిస్తున్నాం. ఎవరి ఒత్తడికి లొంగం అంటున్నారు.

తెలంగాణలో... డబుల్ డిజిట్‌పై కన్నేసిన కాంగ్రెస్ బిజెపి

(మొదటిపేజీ తరువాయి)

అనూహ్యంగా నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు మెజారిటీ స్థానాలు కైవశం చేసుకోవడానికి ఉవ్విళ్లూరుతుండగా అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం నిలుపుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ పార్లమెంట్ ఎన్నికలు ప్రధానంగా సిఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్ఠాత్మకం కానున్నాయి. గతంలో ఉన్న మూడు సీట్లను మించి సీట్లు సాధిస్తేనే ఆయన నాయకత్వంపై గురికుదురుతుంది. అలాగే మంత్రులకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఒక్కో పార్లమెంట్ నియాజకవర్గానికి మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్నారు. గతంలో ప్రాతినిధ్యం వహించిన రేంవత్ రెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మల్కాజిగిరి, భువనగిరి, నల్లగొండల్లో గెలుపు ముఖ్యం. అలాగే పాలమూరులోని రెండు సీట్లు కూడా సిఎం రేవంత్‌కు ప్రతిష్ఠాత్మకం కానున్నాయి. ఐదు నెలల క్రితం అధికారం కోల్పోయిన కేసీఆర్ ఒకటి రెండు స్థానాలైనా గెలుచుకొని పార్టీని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. లోక్‌సభ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్ రాజకీయ ముఖచిత్రంపై ప్రభావం చూపనున్నందున మూడు ప్రధాన పార్టీలకూ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. సోమవారం జరగనున్న పోలింగ్‌లో తెలంగాణ ప్రజలు ఎవరిని ఆదరించబోతున్నారో, ఎవరిని తిరస్కరించబోతున్నారో తీర్పు ఇవ్వనున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయి ఐదు నెలలైనా వాస్తవంలోకి రాకుండా తెలంగాణను పాలించే సమర్థత తనకు మాత్రమే ఉందన్న భ్రమల్లో ఉన్న కేసీఆర్ 12 సీట్లు గెలిస్తే తానే ప్రధాని అంటూ బీరాలు పలికారు. బహిరంగ సభల్లో కూడా అదే విధంగా మాట్లాడారు. కేవలం ఐదు నెలల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రచారం చేయడం ఆయన అధికారం కోల్పోవడం తట్టుకోలేక పోయారని నిరూపిస్తోంది. తెలంగాణలో ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కీలకం కానున్నాయి. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. ఆ క్రమంలో ఇప్పటి వరకు మూడు దశల్లో మొత్తం 285 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. రేపు నాలుగో దశ పోలింగ్ జరుగుతుంది. ఇంకా మూడు దశలు మే 20, మే 25, జూన్ ఒకటవ తేదీన జరగనున్నాయి. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుంది. అదే రోజు దేశంలోని ఓటరు ఏ పార్టీకి అధికారం కట్టబెడతాడనే విషయం స్పష్టం కానుంది. అలాగే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సైతం అదే రోజు లెక్కించనున్నారు. దీంతో ఆ యా రాష్ట్రాల్లోని ఓటర్లు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది సుస్పష్టం కానుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని మొత్తం 175 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మరోవైపు ఒడిశా అసెంబ్లీకి సైతం 4 దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ క్రమంలో మే 13వ తేదీన ఆ రాష్ట్ర అసెంబ్లీకి తొలి దశ పోలింగ్ జరగనుంది. జూన్ 1వ తేదీన జరిగే నాలుగో దశ పోలింగ్‌తో ఒడిశా అసెంబ్లీకి పోలింగ్ ముగియనుంది.

పాక్ ఆక్రమిత... కాశ్మీర్ ముమ్మాటికి భారత్‌దే

లక్నో మే 12 (నిఘా న్యూస్): అణుబాంబులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడతారేమోగానీ భాజపా కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌దేనని, దాన్ని తీసుకుంటామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్, రాయబరేలీల్లో నిర్వహించిన ప్రచార సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, అందుకే ఆ దేశాన్ని గౌరవించాలంటూ హస్తం పార్టీ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఇటీవల వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

"పాక్ వద్ద అణుబాంబులు ఉన్నాయని మణిశంకర్ అయ్యర్, ఫరుఖ్ అబ్దుల్లాలు చెబుతున్నారు. పీవోకేను అడగవద్దంటున్నారు. రాహుల్ గాంధీ మీరు అణుబాంబులకు భయపడాలనుకుంటే భయపడండి. కానీ, మేం అలా కాదు. పీవోకే భారత్‌కు చెందినదే. దాన్ని తిరిగి తీసుకుంటాం అని అమిత్ షా పేర్కొన్నారు. రాయ్‌బరేలీలో గాంధీ కుటుంబానికి ఏళ్లపాటు అవకాశం ఇచ్చినా ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. స్థానికుల కష్టసుఖాలను ఆ కుటుంబం ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో ఇక్కడినుంచి ప్రాతినిధ్యం వహించిన సోనియా గాంధీ తన ఎంపీ నిధుల్లో 70 శాతానికిపైగా మైనార్టీలకే ఖర్చు చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ కంచుకోట, సోనియాను రెండు దశాబ్దాలుగా లోక్‌సభకు పంపుతూ వస్తున్న రాయ్‌బరేలీ నుంచి ఈసారి రాహుల్ గాంధీ పోటీ చేస్తోన్న విషయం తెలిసిందే. ఇది గాంధీ కుటుంబ స్థానం అని చాలా మంది చెప్పారు. నిజమే ఇక్కడి ప్రజలు గాంధీ, నెహ్రూ కుటుంబాలను ఏళ్ల తరబడి గెలిపించారు. అయితే ఎన్నికైన తర్వాత సోనియా, ఆమె కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు ఇక్కడికి వచ్చారని అమిత్ షా ప్రశ్నించారు. ఆ కుటుంబం అబద్ధాలు చెప్పడంలో ఆరితేరిందని విమర్శించారు.

గాలివాన బీభత్సంపై రేవంత్ సమీక్ష

హైదరాబాద్ మే 12(నిఘా న్యూస్): తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సవిరీక్ష చేశారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల పరిధిలో గాలి వాన, పిడుగులు పడి సంభవించిన నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన ఇద్దరి కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలంలోని గిమ్మగ్రామంలో పిడుగుపాటుకు ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి తగిన వైద్య సాయం అందేలా చూడాలని అక్కడి అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోతే, రైతులు ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో గాలివాన భీబత్సం సృష్టించింది. ఆదివారం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో ధాన్యం తడిసిపోయింది. జైనథ్ మండలం పిడుగుపాటుకు ఐదుగురికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు. కాగా, మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం రామోజీ పల్లిలో పిడుగుపాటుకు తండ్రి,కొడుకు శ్రీరాములు(45), శివరాజు (15)మృతి చెందాడు. కాగా, రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. పార్లమెంట్ నాలుగో విడుత ఎన్నికలు తెలంగాణ వ్యాప్తంగా జరుగనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి సైతం ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబా ద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 3040 కిలోవిరీటర్ల వేగంతో గాలులు వీస్తూ వానలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

ఎపిలో జగన్, బాబు... భవితవ్యంపై నేడు ఓటర్ల తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

ఇటు వైసిపి హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. మరోమారు అధికారంలోకి రావడానికి జగన్ సర్వశక్తులు ఒడ్డారు. తానే స్టార్ కాంపెయినర్‌గా ప్రచారం నిర్వహించారు. ఒక్క చాన్స్‌తో గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకున్న జగన్, సంక్షేమ కార్యక్రమాల పేరుతో ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తూ పోయారు. ఇదే తన పరిపాలనకు గీటురాయి అని, లబ్ది పొందిన వారు ఓటేయాలని ప్రచారంలో కోరారు. అధికారంలో ఉండగా విపక్ష నేతలపై కేసులతో ఉక్కిరిబిక్కిరి చేశారు. ఎదురు తిరిగిన వారిని కేసులతో వేధించారు. ఈ అంశాలే ఎన్నికల్లో ప్రచారాంశాలుగా మారాయి. జగన్‌కు దీటుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీలు ప్రచారం చేపట్టారు. తిరిగి అధికారం కోసం చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎపిలో అదృష్టం ఎవరిని వరించనుందో గానీ పోలింగ్ తీరును బట్టి అంచనావేయవచ్చు. ప్ర

పోలింగ్ శాతం పెంచేందుకు కృషి

అంబర్ పేటలో పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

అంబర్ పేట, మే 12 (నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని అంబర్ పేట నియోజకవర్గంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. నిబంధనల ప్రకారం నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం ఓటింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రిని సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేర్చారు. నియోజకవర్గానికి సంబంధించి బర్కత్ పురా రెడ్డి ఉమెన్స్ కళాశాలను ప్రధాన కేంద్రంగా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఈవీఎంలను ఇక్కడే భద్రపరిచిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం కూడా ఈవీఎంలను ఇక్కడే స్ట్రాంగ్ రూంలో భద్రపరుస్తారు. ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లపై నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి(ఏఆర్వో) అపర్ణ వివరాలను వెల్లడించారు. నియోజకవర్గం పరిధిలో 236 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసినట్లు ఏఆర్వో తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ కు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు సహాయక సిబ్బంది ఉంటారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వరు, వెబ్కాస్టింట్ అధికారి, బూత్ లెవెల్ అధికారి ఉంటారని చెప్పారు. 21 రూట్లలో 21 మంది రూట్ ఆఫీసర్లు, 21 మంది సెక్టార్ అధికారులు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. సున్నిత పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ లో నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. అవసరమైన

కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలను కూడా పెట్టామని పేర్కొన్నారు. ఈవీఎంలు ఏవైనా సతాయిస్తే వెంటనే వాటిని బాగుచేయడానికి, ప్రారంభానికి మొరాయిస్తే మరమ్మతు చేయడానికి ఈసీఐఎల్ నుంచి స్పెషల్ టీమ్స్ అందుబాటులో ఉంచామన్నారు. పోలింగ్ రోజు అత్యవసరంగా వీరు సిద్ధంగా ఉంటారని చెప్పారు. అదే విధంగా 20శాతం అదనపు ఈవీఎంలు కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు.ఈవీఎం, వీవీ ప్యాట్లతో పాటు పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలింపు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని ఏఆర్వో తెలిపారు. బస్సుల్లో వీరిని తరలిస్తున్నామని, ప్రతి బస్సుకు పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేశామని సహాయ ఎన్నికల అధికారి తెలిపారు. 236 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి భవనాల్లో వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేందుకు ఈసారి వీల్చైర్లు ఉంచామన్నారు. వీరిని ఇంటి నుంచి తీసుకువచ్చి మళ్లీ ఇంటి దగ్గర దించేందుకు ఆటోలు, వాహనాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ర్యాంపులు పెట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.పోలింగ్ శాతం పెంచేందుకు కృషి పోలింగ్ శాతం పెంచేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఏఆర్వో చెప్పారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. అందరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ఉంటుందని చెప్పారు. నియోజకవర్గంలో మొత్తం 2, 79,924 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఏఆర్వో అపర్ణ తెలిపారు. ఇందులో 1,41,080 మంది పురుషులు, 1,38,832 మంది మహిళలు, 12 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ఆమె చెప్పారు.

రఘు వీర్ రెడ్డి గెలుపు కోసం కృషి

బిఆర్ఎస్ నాయకులు కర్ణ మహేందర్ రెడ్డి

నాగార్జునసాగర్, మే 12 (నిఘా న్యూస్): నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని పార్టీలకు అతీతంగా గెలిపించాలని కర్ణ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నలగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో దిక్కు తోచని స్థితిలో ఉన్న బిఆర్ఎస్ ను వదిలి జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి చేయగల దమ్మున్న వ్యక్తి కావడంతో బిఅరెస్ ను వదిలి రఘు రెడ్డి గెలుపు కోసం కృషి చేసినట్టు తెలిపారు. వ్యక్తిగతంగా కుందూరు కుటుంభమంతా మాజీ మంత్రి జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డి,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిలు వ్యక్తులను సైతం ఆపదలో ఆదుకునే గుణం కలిగిన వ్యక్తులు అందుకే రాజీనామా చేసి రఘువీరుడికి సంపూర్ణ మద్దతు తెలిపినట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి, టిఆర్ఎస్ కు

చెందిన ఒకటో వార్డు ఎస్టీ సెల్ అధ్యక్షులు కండేల వెంకటేశ్వర్లు, 3వ వార్డు అధ్యక్షులు ఊర శ్రీనివాస్,యాదవ సంఘం సాగర్ అధ్యక్షులు వెంకటయ్య,టౌన్ కార్యదర్శి కృష్ణయ్య,7వ వార్డు అధ్యక్షులు కొండలు,5వ వార్డు అధ్యక్షులు సిరికొండ మధు,మహిళ అధ్యక్షురాలు మాధవి,కార్యదర్శి విజయ,నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకురాలు అమ్మ

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం: డా.శోభాదేవి

ఖమ్మం, మే 12 (నిఘా న్యూస్): జీవరాసులన్నిటిలోను అత్యంత నిస్వార్థ సేవకురాలు అమ్మేనని ఆమె సేవలు వెలకట్టలేమని, అమ్మ ఎన్ని బాధలు పడినా పిల్లలు బాగుండాలని కోరుకుంటుందని అంతర్జాతీయ తల్లుల దినోత్సవం పురస్కరించుకుని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన మాతృ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రముఖ డాక్టర్ పేర్ల శోభాదేవి కొనియాడారు. ఆదివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా మహిళా మూర్తులకు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం నగర ప్రముఖ స్త్రీ వైద్యురాలు పేర్ల శోభాదేవి తల్లుల దినోత్సవం లో ముఖ్య అతిథిగా హాజరై అవసగాహన కలిగించారు. జరిగిన మాతృ దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ సీతయ్య, మహిళా ప్రతినిధి మచ్చ లక్ష్మి మాతృత్వం గొప్ప తనాన్ని గురుంచి తెలియజేశారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవానికి పలువురు దాతలు సహృదయాన్ని చాటుకున్నారు జె. నాగభూషణం జి. సుభాషచంద్ర బోస్ హైదరాబాద్, ఇండో ఖాతార్. వెంకటేశ్వర గార్డెన్స్ శ్రీకాంత్, శ్రీనివాస స్కూల్ విద్యాసంస్థల అధినేతలకు ప్రత్యేక ధన్యవాదములు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం మహిళలకు, 44,45వ డివిజన్ల పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శాలువాలు తాంబూలం, గాజులు, చేతి రుమాలు పూలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమం లో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, ట్రెజరర్ సుదర్శన్. ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, నర్సింహారావు. శంకర్ గౌడ్, పాదం యోగ ఆర్గనైజర్ సంధ్య, సన్మానించారు. కార్యక్ర మంలో మాధవి,రజని సౌజన్య,రమ పద్మ, రాణి, లక్ష్మి, కళావతి దయామని తదితరులు పాల్గొన్నారు.

ఓటమి నుండి గుణపాఠం నేర్చుకోని బిఆర్ఎస్

ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన చిలుకా నగర్ మాజీ కార్పొరేటర్ గోపు సరస్వతి

చిలుకానగర్, మే 12 (నిఘా న్యూస్): చిలుకా నగర్ 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోపు సరస్వతి సదానంద్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గోపు సదానంద్, ఎస్టీ సెల్ సర్కిల్ ప్రెసిడెంట్ కుర్ర కృష్ణ నాయక్ ఉద్యమకారులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మితిమీరిన విశ్వాసంతో మొన్నటి ఎమ్మెల్యే ఎలక్షన్లలో బోల్తా పడ్డ కూడా ఎదురు దెబ్బ తగిలినా కూడా గుణపాఠం నేర్చుకోకుండా అదే ఒంటెద్దు పోకడతో ముందుకు పోతూ అసలు కార్యకర్తలు,ఉద్యమకారులను పట్టించుకోకుండా మధ్యలో వచ్చిన వారి చెప్పుడు మాటలు విని అసలు వ్యక్తులను పట్టించుకోకుండా పార్టీ సీనియర్లను విస్మరిస్తూ, పార్టీని సర్వనాశనం చేసిన వారిని పట్టించుకుంటూ ఉన్న అధిష్టానాన్ని చూసి తట్టుకోలేక,పార్టీ పతనాన్ని చూడలేక, మా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం వల్ల రాజీనామా చేయడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వంపై పూర్తిగా విశ్వాసం పోవడం వల్ల ఉద్యమకారుడైన ఈటల రాజేందర్ పిలుపుమేరకు, ఉద్యమకారులైన మమ్మల్ని గౌరవించి పిలవడం వల్ల బిజెపి పార్టీలో చేరడానికి ముందుకు వచ్చి బిజెపి పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు. గత 20 రోజులుగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులని , కార్యకర్తలని, ఉద్యమకారులను కలిసి మాట్లాడినప్పుడు వారి అభీష్టం మేరకే ఈటల రాజేందర్ సారథ్యంలో వారి గెలుపు కోసం పార్టీలో చేరడం జరిగింది.అందరూ మాజీ ఉద్యమకారులు కార్యకర్తలు కూడా ఈటల రాజేందర్ గెలుపు కోసం మాతో కలిసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.అందరు కూడా మాతోని టచ్ లో ఉన్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు, మాజీ కౌన్సిలర్ గొంగులూరి శ్రీనివాస్ శర్మ,కంచర్ల భరత్ రెడ్డి,ఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్రామానుజుల తిరునక్షత్ర వార్షికోత్సవం

హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మౌలాలి, మే 12 (నిఘా న్యూస్): రామానుజ సర్కిల్ తిరునక్షత్ర విగ్రహ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ ఎఫ్ సి చౌరస్తాలో 1007వ తిరునక్షత్రముని ఆచార్యమూర్తికి ఆరాధన, తిరుమంజనం, ఆచార్య అష్టోత్తర శతనామార్చన, భజ యతిరాజ స్తోత్ర సామూహిక పారాయణం నిర్వహించారు. సర్కిల్ చుట్టూ వేలాది వాహనాలపై వెళ్లేవారంతా, ఆగి ఆచార్య దివ్యమంగళ మూర్తిని దర్శించుకున్నారు. సోలిస్ కంటి ఆస్పత్రి అధినేత రాము ఆర్ద్ర నక్షత్రం రోజు భగవద్రామానుజుల విగ్రహమూర్తికి సంప్రదాయ ఆరాధనా కైంకర్యం నిర్వహించడంతో పాటు ప్రసాద వితరణ నిర్వహించారు. ఐదువందల మందికి ఆచార్య నివేదిత అన్న ప్రసాదాన్ని, 60లీటర్ల మజ్జిగ పానీయాన్నిఅందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. భగవద్రామానుజుల తిరునక్షత్ర,విగ్రహ 8వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పోరేటర్లు పి.దేవేందర్ రెడ్డి జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీమాన్ జి.శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ కార్యమంలో వైష్ణవశ్రీ సంఘ సభ్యులు, సంప్రదాయగోష్ఠిలో పాల్గొన్నారు.

అమిత్ షా స్వాగతం పలికిన స్వామి యాదవ్

చిలుకా నగర్, మే 12 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన మహాజన సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వచ్చేసారు. ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంఘీ స్వామి యాదవ్ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలకు మాత్రమే ఇలాంటి అవకాశం లభించడం సంతోషమని ఏ పార్టీ నాయకులైన హైదరాబాద్ పర్యటనకు వస్తే బడా నాయకులు మాత్రమే స్వాగతం పలుకుతారని బిజెపి పార్టీ కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు స్వాగతం పలకడం చూస్తుంటే కార్యకర్తలకు నాయకులకు ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి అవకాశం ప్రతి కార్యకర్తకు రావాలని కోరుకుంటున్నానని, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

హబ్సిగూడ, మే 12 (నిఘా న్యూస్): ఎండల తీవ్రతను చూసి భయపడవద్దని ప్రతి ఒక్కరూ పోటుహక్కును వినియోగించుకో వాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఓటు వేయడానికి వచ్చే టప్పుడు తప్పకుండా ఏదైనా ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని, ప్రజా స్వామ్యంలో ఓటు విలువ చాలా గొప్పదని పేర్కొన్నారు. కేవలం ఒక్క బాల్ పూర్తి మ్యాచ్ ని ప్రభావితం చేస్తుంది. మీ ఒక్క ఓటు భావితరాల భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ప్రజా సంగ్రామంలో నీ ఓటు ఓ ప్రత్యేకత, ఓ హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ. శాసనసభ ఓటింగ్ లో ఎలా అయితే పాల్గొన్నారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అలానే ఉత్సాహం తో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రాంతంలో, గ్రామీణ ప్రాంతంలో విద్యావంతులు, యువకులు వ్యాపారస్తులు, మేధావులు, ప్రజలు ఓటు హక్కును వినియోగించు కోవాలి అని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కును వినియోగించు కుందాం

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

వరంగల్, మే 12 (నిఘా న్యూస్): రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకోని నేర,అవినీతి రహిత పాలనను అందించే వారిని ఎన్నుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కోకసారి ఎన్నుకోబడే నాయకున్ని అంబేద్కర్ తన కుటుంబాన్ని, తన జీవితాన్ని త్యాగం చేసి మనకు ఎంతగానో ప్రాయాసపడి ఓటు హక్కును అందిస్తే, ఓటును మద్యం సీసాలకు, బీరు, బిర్యానిలకు, డబ్బులకు తలోగ్గకుండా సరైన నాయకునికి వేయకుండా,పేదల గురించి మాట్లాడే ప్రభుత్వాన్ని ఎన్నుకోకుండా ఓటును దుర్వినియోగం చేసుకోవడం సరైంది కాదన్నారు. మారుమూల గ్రామం నుండి దేశ రాజధాని వరకు మనం వేసే ఓటే ప్రామాణికమని, మన విలువైన ఓటు మనకు వజ్రాయుధం లాంటిదని దానిని సరైన దిశలో మలుచుకోవాలన్నారు. ప్రపంచ దేశాల్లోకెళ్ళ అత్యున్నతమైన మన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చేరనుండి రక్షించుకోవాలన్నారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను మనం ముందుకు తీసుకు పోవాలన్నారు.

కామారెడ్డిలో యోగా చికిత్సా కేంద్రం

కామారెడ్డి, మే 12 (నిఘా న్యూస్): నేపాల్ యోగి రాజు గురు కేశవ్ ఉపాధ్యాయ కుసుమ్ సునర్ టీం ఆపరేటర్ నేపాల్ వారిచే కామారెడ్డి పట్టణంలోని స్నేహ పురి కాలనీ పార్కులో యోగ శిబిరం చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యోగి రాజ్ గురు కేశవ్ ఉపాధ్యాయ, స్నేహపూరి కాలనీ పార్క్ అధ్యక్షులు గ్యార సాయిలు మాట్లాడుతూ ఈ రోజులలో మోకాళ్ళ నొప్పులతో, నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. మెడ నొప్పి నడుమునొప్పి కీళ్లనొప్పి. సంధివాతం పక్షవాతం, పిట్స్, సోరియాసిస్, బిపి, షుగర్, కంటి దృష్టి, సమస్త గర్భాశయ వ్యాధులు సంతానం లేని వారికి సంతన ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటలలో వేలకు వేలు డబ్బులు పెట్టుకొని ఖర్చు పెట్టుకుంటారు, అయినా కూడా తక్కువ కాని వారు కామారెడ్డిలో నేపాల్ నుండి వచ్చి బాధిత రోగులకు చికిత్స సేవలందిస్తున్న వీరిని సంప్రదించవలసిందిగా కోరారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుసుమ్ సునార్, సాలిక్ గ్రామ్, ప్రేమ్ రాజు వసుంధర సుధాకర్ రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి రమేష్, బాలరాజు మారుతి నాగేందర్ పాల్గొన్నారు.

ఉచ్చులో పడి ఆరు పాడి గేదెలు మృతి

ఏటూరు నాగారం, మే 12 (నిఘా న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ముల్లె కట్ట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అడవి జంతువుల కోసం అమర్చిన ఉచ్చులకు ఆదివారం తెల్లవారు జామున అటువైపు మేతకు వెళ్లిన ఆరు గేదెలు ఆ ఉచ్చులలో పడి మృతి చెందాయి. అవి రొయ్యూరు, శంకరాజపల్లి, ముల్లె కట్ట గ్రామాలకు చెందిన రైతులవిగా గుర్తించగా వాటి విలువ సుమారు ఐదు లక్షల వరకు ఉంటుందని చనిపోయిన గేదెల యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలని అంతేకాకుండా అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు వారిని గుర్తించి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

ఎన్నికలు సజావుగా సాగేలా

భారీగా బందోబస్తు: సీపీ తరుణ్ జోషి

ఉప్పల్, మే 12 (నిఘా న్యూస్): సోమవారం జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి సైనిక్ పురి భవన్స్ కళాశాల, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, గుర్రగూడ లోని స్ఫూర్తి కళాశాల, మేడ్చల్ లోని హెూలీ మేరీ కళాశాలలోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లు, అధికారులు కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మెటల్ బారికేడ్ వ్యవస్థ ప్రయోజనాలు వివరించి, వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మల్కాజి గిరి డీసీపీ పద్మజ, ఏసిపిలు, ఇతర అధికారులు ఉన్నారు.

కాంగ్రెస్ వైపే ముస్లిం మైనారిటీలు

- సికింద్రాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు
- విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అంబర్ పేట, మే 12 (నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికల సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల ఓట్లు కీలకంగా మారాయి. ఈ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీల ఓట్లు ఎటువైపు పడుతాయనేది సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఓట్లు అధికార కాంగ్రెస్ పార్టీకి పడుతాయా లేక బీఆర్ఎస్ కు పడుతాయా అనే చర్చ జరుగుతుంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లీంలుఅంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికి ఆ పార్టీ అభ్యర్థులకు వేశారు దీంతో సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగావిజయం సాధించారు. ఒక్క నాంపల్లిలో మాత్రం ఎంఐఎం అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పుడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో ముస్లీంలు అంతా ఆ పార్టీకి మద్దతు పలికారు. ఆ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ కూడా బీఆర్ఎస్ కే మద్దతు పలికింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. సమీకరణలు మారాయి. దేశాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి. ముస్లీంలు అంతా ఇండియా కూటమికి మద్దతు తెలుపుతున్నారు. అంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని, ఆ పార్టీకే ఓటు వేయాలని మత పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయం ప్రకారం ముస్లీంలు అంతా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే మసీదులలో వారి పెద్దలు ఈ విషయాన్ని అందరికి చెప్పినట్లు సమాచారం. అలాగే ఎంఐఎం పార్టీ కూడా ముస్లీంలు అంతా కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలపాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సికింద్రాబాద్ లోక సభ పరిధిలో 5.75 లక్షల ముస్లీం మైనార్టీ ఓటర్లు ఉన్నారు. ఇందులో అంబర్ పేట నియోజకవర్గంలో 20 శాతం, ముషీరాబాద్ లో 19, ఖైరతాబాద్ లో 24 జూబ్లీహిల్స్ లో 80, నాంపల్లిలో 70 శాతం, సికింద్రాబాద్ లో 18 శాతం, సనత్ నగర్ లో 14 శాతం ముస్లీం ఓటర్లు ఉన్నారు. ఇందులో 50శాతం ఓట్లు (2,87,500) పోలైన ఇందులో కాంగ్రెస్ పార్టీకి కనీసం 2.50 లక్షల ఓట్లు పడుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు కూడా ఈ ఓట్లకు జత కానుంది. గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేకున్న అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అంజన్ కుమార్ యాదవ్ కు 1.75లక్షల ఓట్లు పోలయ్యాయి. దీన్ని బట్టిఈ ఎన్నికల్లో చూస్తే నాలుగున్నర లక్షల ఓట్లు కాంగ్రెస్ పడే అవకాశం ఉందని, గెలుపు తమదేనని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మైనార్టీ ఓట్లు మాకే పడతాయని బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ నమ్మకంతో ఉన్నారు. ముస్లిం మైనార్టీల ఓటు బ్యాంకుతో తాను విజయం సాధిస్తానని ఆయన ధీమాతో ఉన్నారు. అయితే ముస్లీంల ఓట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ పంచుకుంటే హిందువుల ఓట్లతో తాను విజయం సాధించడం ఖాయమని బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమాతో ఉన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ముస్లీం మైనార్టీల ఓట్ల పైనే ఆశలు పెట్టుకున్నాయి.

నారాయణపేటలో ఎన్నికలకు సర్వం సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట, మే 12 (నిఘా న్యూస్): మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు నారాయణపేట జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నారాయణ పేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి సూక్ష్మ పరిశీలకుల, ఫైనల్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా,రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్, నారాయణ పేట జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష ల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లో నిర్వహించారు. రెండు నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలకు గాను రిజర్వు తో కలుపుకొని 171 మంది సూక్ష్మ పరిశీలకులను అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటాయించారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 270, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 284 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 2624 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. నారాయణపేట నియోజకవర్గానికి 320 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 320 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 640 ఓపీవోలను తీసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి

336 మంది ప్రిసైడింగ్ అధికారులు, 336 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 672 మంది ఓపీవోలను తీసుకున్నారు. నారాయణపేట నియోజకవర్గంలో మొత్తం 2,36,182 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 119682 ఓటర్లు, పురుషులు 116497 మంది ఉండగా, ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నారు. అలాగే మక్తల్ నియోజకవర్గంలో 244173 మంది ఓటర్లు ఉండగా వారిలో 119809 మంది పురుషులు, 124363 మంది మహిళలు, ఇతర ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు.

పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేత

ఖమ్మం, మే 12 (నిఘా న్యూస్): లోకసభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7

గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న 1896 పోలింగ్ కేంద్రాల వద్ద మే 13న ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు

పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో ఎవరైనా ప్రలోభాలకు గురి చేయటం, ఉల్లంఘన లు దృష్టికి వస్తే సి-విజిల్ యాప్‌కు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.మధు సూదన్ నాయక్, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి,ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు ఉన్నారు.

లౌకికవాద పరిరక్షణకు కాంగ్రెస్ ను గెలిపించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం, మే 12 (నిఘా న్యూస్): లౌకికవాద పరిరక్షణకు సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ,17వ పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలుగా చెప్పుకోవచ్చునన్నారు. దేశాన్ని మతం పేర, కులం పేర విభజించాలనుకునే బిజెపి మరో పక్క లౌకికవాద ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడిన ఇండియా కూటమి బరిలో ఉన్నాయని ప్రజలు ఆలోచించి ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే లౌకికవాదం మనుగడ కొనసాగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో సిపిఐ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు.తాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శంకర జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

నల్లకుంట, మే 12 (నిఘా న్యూస్): శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆదివారం నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకర మఠంలో నిర్వహించారు. ఇప్పటి వరకు 500 మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు సంస్థ అధ్యక్షురాలు సంధ్యారాణి పాలపర్తి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఎండాకాలంలో దేవాలయాల్లో, నాలుగు రోడ్ల కూడళ్లలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి తెలియచేశారు.ఈ సంవత్సరం కూడా ఎండాకాలం అంతా మజ్జిగ వితరణ,మంచి నీళ్ళ వితరణ చేయదలచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగు సంఘం అహ్మదాబాద్ వారి సహకారంతో నిర్వహించారు. రమణ, యాదగిరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య సంకీర్తనలపై నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, మే 12 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు అభిషేక్ సూత్రపు ఆధ్వర్యంలో అన్నమాచార్య జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. అన్నమయ్య సంకీర్తనలు అభిషేక్ ఆలపించారు. అన్నమయ్య సంకీర్తనలపై కూచిపూడి నృత్య ప్రదర్శనలు కూడా ప్రదర్శించారు. వసుధ సౌమ్య, హర్షిత, కుమారి ప్రణవి కిరణ్ కుమార్ లలిత శ్వేతప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్యంలో అన్నమయ్య సంకీర్తనలు నారాయణతే నమో నమో, అదిగో అల్లదిగో, తందనాన భళా, తందనాన, చక్కని తలికి చాంగ్ భళా, అలరులు కురియగా, మొదలైన సంకీర్తనలపై కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి దైవజ్ఞ శర్మ సరిత ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

చెన్నకేశవ స్వామి కళ్యాణమునకు ఆహ్వానం

ఎమ్మెల్యేను కలిసిన పూజారి శేషాచార్యులు

వలిగొండ, మే 12 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ఈనెల 23, 24, తేదీలలో జరుగు శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణమునకు రావలసిందిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శేషాచార్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి, మే 12 (నిఘా న్యూస్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకులను చందానగర్ వో అదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ సభ్యులు మాతృమూర్తులకు శాలువాతో సన్మానించి వారికి చీరలతో పాటు పండ్లను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ వ్యవస్థపక ఆధ్యక్షుడు కొండ విజయ్ మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాతృదినోత్సవ వేడుకులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అమ్మది ఓక ప్రత్యేక స్థానం అని, అమ్మ గొప్పదనాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మారం వెంకటేశ్వర్లు గుప్తా, మదుసూధన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

వలిగొండ, మే 12 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని (ఎం) తుర్కపల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యూగందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పలుసం సతీష్, కాంగ్రెస్ నాయకులు నోముల నరేందర్, సత్యనారాయణ, మాసంపెల్లి శ్రీరాములు, సల్ల మచ్చగిరి, సింగనబోయిన నరసింహ, బెల్లి లింగయ్య, బట్టు సాయి, బట్టు నరేష్, బాదే సురేష్, బట్టు శ్రావణ్, మునగాల నరేష్, మొగిలిపాక యాదయ్య, బట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటెయ్యండి

విశాఖపట్నం, మే 12 (నిఘా న్యూస్): ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ కమిషనరేట్లో ఎన్నికల బందోబస్తు పై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎగైల్ యాప్ గురించి అవగాహన కల్పించారు. యాప్ తమ మొబైల్లో యాక్టివేట్ చేసుకుని ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు తక్షణం యాప్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

చేవెళ్లలో బిఆర్ఎస్ జెండా ఎగర రేస్తాం

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దారు వెంకట్ రావు



శేరిలింగంపల్లి, మే 12 (నిఘా న్యూస్): చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయమని, లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు పని చేస్తున్నారని శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు దారు వెంకట్ రావు అన్నారు. ఆదివారం హైదర్ నగర్ డివిజన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని,బీజేపీ పదేళ్ల కాలంలో చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేయలేదని ఆరోపించారు.కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఒక బిసి బిడ్డగా రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నప్పుడు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి నేటికి సాక్షాత్కారమన్నారు.ఆ తర్వాత పదవి లేకపోయినా సమస్యల పరిష్కారంకోసం 30 ఏళ్లుగా బీసీ,ఎస్సీ,ఎస్టీల కొరకు ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ఆయన్ను ఎంపీగా గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలను అందిస్తారని తెలిపారు.

ఏపీలో జరుగుతున్న పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిమూలం వెంకటసుబ్బయ్య యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓటుహక్కును బాధ్యతగా గుర్తించాలని లేనిపక్షంలో ప్రశ్నించే హక్కును కోల్పోతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. డబ్బులు పంచడం ఒక్కటే సంక్షేమం కాదని, ప్రజలకు శాశ్వత ఆదాయం వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం కూడా ఉందని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు ప్రాజెక్టులు అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరమని ఇందు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రజలు ఆలోచించాలని ఆదిమూలం వెంకట సుబ్బయ్య యాదవ్ సూచించారు.

-కడప, మే 12 (నిఘా న్యూస్):

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటేయాలి

ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్.రెడ్డి

హైదరాబాద్, మే 12 (నిఘా న్యూస్): దేశ భవిష్యత్తును నిర్మించే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటర్ బాధ్యతా యుతంగా ఓటింగ్ లో పాల్గొనాలని ట్రస్మా ప్రధాన కార్యదర్శిలు ఎస్ఎన్.రెడ్డి, ఎన్.రమేష్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విద్యా సంస్థల సంఘం(ట్రస్మా) ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాసంస్థలు యజమానులతో కలసి వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలలో మన భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడడానికి మంచి లక్షణాలను కలిగిన, దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే నాయకుణ్ణి ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికల రోజు ఇచ్చే సెలవు రోజును సాధారణ సెలవు దినంగా భావించకుండా, దేశ నిర్మాణం కోసం కేటాయించిన పవిత్ర మైన రోజుగా పరిగణించి, బాధ్యతాయుతంగా ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి చింతల రామచందర్, సలహాదారు ఎస్.రామ్ రెడ్డి, ప్రధాన సలహాదారు కడారి అనంత రెడ్డి, సలహాదారులు ఎస్.రాంరెడ్డి, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, స్పోక్స్ పర్సన్ చింతల రాంచందర్ రాష్ట్ర సంఘం, జిల్లా సంఘం, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

సోషల్ విరీడియాలో..

అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు

తెలంగాణ డిజిపి రవిగుప్తా

హైదరాబాద్, మే 12 (నిఘా న్యూస్): తెలంగాణలో సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీజీపీ రవి గుప్తా తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినిగించుకోవాలి డీజీపీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విరీడియాతో మాట్లాడుతూ సోషల్ విరీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ విరీడియా కోసం ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు చేశాం. రాష్ట్ర సరిహద్దుల్లో పారామెలిటీ బలగాలతో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. అలాగే ఎన్నికల్లో ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు 73,414 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 500 తెలంగాణ స్పెషల్ ఫోర్స్ విభాగాలు సహా.. 164 సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్సెస్‌తో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వివరాలను వెల్లడించారు. అలాగే 7వేల మంది ఇతర రాష్ట్రాల హోంగార్డులతో బందోబస్తు నిర్వహి స్తున్నా మని, 89 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 173 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రూ.186కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, తనిఖీలకు సంబంధించి 8,863 కేసులు నమోదు చేశామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో కేంద్ర బలాలతో భద్రత ఏర్పాటు చేసామని అన్నారు.

ఇన్నోవా కారులో కోటిన్నర స్వాధీనం

ఖమ్మం, మే 12 (నిఘా న్యూస్): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల వేళ భారీ మొత్తంలో పోలీసులు డబ్బును స్వాధీనం చేసుకున్నారు. సినిమా ఫక్కీలో ఓ ఇన్నోవా కారును ఛేజ్ చేసి డబ్బు తరలిస్తున్న వారిని పట్టుకున్నారు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపునకు ఓ ఇన్నోవా వెళ్తోంది. నాయకనగూడెం వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఇన్నోవా కారు ఆపితే ఆగకుండా వెళ్లింది. సిబ్బందికి అనుమానం వచ్చి ఆ కారును చేజ్ చేశారు. పది కిలోవిరీటర్ల మేర పోలీసులు వెంబడించారు. ఈ క్రమంలో దేవుడి తండా వద్ద ఇన్నోవా వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణం చేసిన ఒకరికి గాయాలు కాగా ఆ వాహనంలో కోటిన్నర రూపాయలు పైగా నగదు బయట పడింది. పోలీసులు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మరోవైపు మరికొన్ని గంటల్లోనే పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనలో జరిగే అవకాశం ఉంది. డబ్బు తరలించే అవకాశం ఉండటంతో పోలీసులు నిఘా పెంచారు.

పార్లమెంట్ ఎన్నికలకు సర్వసిద్ధం



భువనగిరి, మే 12 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సర్వసిద్ధం చేశామని సహాయ రిటర్నింగ్ అధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని 7 సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సెక్టార్కు సెక్టార్ ఆఫీసర్ ను నియమించామని, ఓటర్ల కోసం గ్రామాల వారిగా మొత్తం 85 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, ఒక్కో పోలింగ్ స్టేషన్ కు 4 ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహిస్తారని, ఎన్నికల సిబ్బందికి సహకరించడానికి బీఎల్ఓ, పంచాయతీ కార్యదర్శితో పాటు పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా 51,400 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో బోతున్నారని ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలలో మంచినీరు, ఓటర్లకు ఎండ నుండి రక్షణ కోసం టెంట్ సౌకర్యం కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

వైరా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా చింతల వసంతరావు ఏకగ్రీవంగా ఎన్నిక

వైరా, మే 12 (నిఘా న్యూస్): వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా నియోజకవర్గ ఎలక్ట్రాన్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. వైరా రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో నూతన అధ్యక్షుడిగా చింతల వసంతరావు, ఉపాధ్యక్షుడిగా ఎస్కే రఫీ ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి లక్ష్మణాచారి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వసంతరావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ప్రధాన కోరిక ఇంటి స్థలాల సాధన హెల్త్ కార్డుల విషయంలో జర్నలిస్టుల భీమా సమస్యల పరిష్కారం కై చొరవ చూపుతానని స్థానిక ఎమ్మెల్యే మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. గౌరవ అధ్యక్షునిగా మామిళ్ళపల్లి విజయ్, సహాయ ఉపాధ్యక్షులుగా మఠం దినేష్ కుమార్, జి ప్రశాంత్, కోశాధికారిగా రేచర్ల నాగరాజు, తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో భూక్య శ్రీనివాసరావు, నెమలికొండ గోవిందా చారి, ధర్మపురి రవితేజ, మాచర్ల యోగానంద్, సత్తెనపల్లి నరసింహారావు, నోముల తిరుమల రావు, ఆత్మకూరు శేషగిరిరావు, పమ్మి రాజు, గొల్లమందల బాబు, సురేష్ సాదం సాయి లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ లో జనతా మార్ట్ ప్రారంభం

శేరిలింగంపల్లి మే 12 (నిఘా న్యూస్): శేరిలింగంపల్లి చందానగర్ పేద మహిళల జీవనోపాధికి పలు రకాల ఉత్పత్తుల తయారీలో ఉచితంగా శిక్షణనందిస్తూ వాటికి తగు మార్కెట్టు కల్పించేలా జనతా మార్ట్ సెంటర్ను ప్రారంభించడం అభినందనీయమని ప్రముఖ కాస్మోటాలజీ సర్జన్ డాక్టర్ అవ్యకత జగదీష్ రెడ్డి అన్నారు ఆదివారం చందానగర్ లో జీవనోపాధి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాత్విక్ జనతా మార్ట్ (చౌక ధరల దుకాణం)ను ఆమె తెలంగాణ లేబర్ ఉమెన్ సేల్ అధ్యక్షులు బనావంతు సుజాతతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు జీవనోపాధిలో ప్రత్యేక శిక్షణను ఉచితంగా అందించడమే కాకుండా వారు ఉత్పత్తి చేసే పలు రకాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సైతం కల్పించడం అభినందనీయం అన్నారు ఆసక్తి కలిగిన మహిళలు ఉచితంగా శిక్షణను పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు మార్లో మహిళలు తయారు చేసే అగర్బత్తులు ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ నాప్కిన్స్తదితరఉత్పత్తులుస్వల్ప ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు.

వైభవంగా శ్రీ భద్రకాళి కళ్యాణ బ్రహ్మోత్సవాలు

వరంగల్, మే 12 (నిఘా న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడుచున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజుతో నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉష:కాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం చతుస్థానార్చన ఉత్సవాంగ నిత్యబలి పూర్తి చేసి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి సింహ వాహనంపై ఊరేగింపు జరిపారు. సాయంకాలం గజవాహనం మీద శ్రీ లక్ష్మీ మాత గా అలంకరించి ఊరేగించి దేవస్థాన ప్రాంగణంలో సుందరంగా నిర్మించిన కళ్యాణ మండపంలోకి శ్రీ భద్రకాళి భద్రేశ్వరల కళ్యాణ సుందరమూర్తులను వేంపుచేసి కళ్యాణోత్సవాన్ని అధికారులు అర్చకులు ఆధ్వర్యంలో అర్చకుల పరస్పర సమన్వయంతో నిర్వహించడం ఒక దివ్యని బూతిని కలిగించింది. ఆదివారం నాటి కార్యక్రమాలకు ఉభయ దాతలైన ఎస్ ఎస్ కె సేవా సమాజ్, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింప చేసిన అనంతరం మధ్యాహ్నం మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈరోజు ఆదివారం కూడా కావటంతో భక్తులు వేలాదిగా గుడికి పోటెత్తారు ఎస్ ఎస్ కె సేవా సమాజ్ వరంగల్ ఆలయానికి విచ్చేసిన భక్తులకు జరిపిన అన్నదానం భక్తుల ప్రశంసలకు పాత్రమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో ఎస్ ఎస్ కె సేవా సమాజ్ అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ దీపక్ శోధన్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ట్రంకు నాగరాజు, కార్యదర్శి మారాటి ధర్మరాజు, కోశాధికారి మామిడి రామ్ కిషన్, విశ్వనాథ్ విక్రమ్, డాక్టర్ ప్రేమ్ రాజ్, మామిడి సర్వేశ్వర్, ట్రంకు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. కల్యాణోత్సవం సాయంకాలం ప్రారంభమైంది. చతుర్దశ భువనాధీశ్వరుడు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు దేవదేవుడు జగద్రక్షనార్థము సకల దేవతలు శివ భక్తుల ఆయురారోగ్య ఐశ్వర్యములు అభివృద్ధి సకల అభ్యుదయని శ్రేయస్సుల కొరకు అవతరించిన శ్రీ భద్రేశ్వరునికి వివాహంగా భూతముగా ద్వితీయ స్వర్ణ యజ్ఞోపవీతమును సమర్పించారు. అనంతరం మదర్థం కన్యాం ప్రున్నిన్వ్వం అని, బ్రాహ్మణులను దక్షిణ ఇచ్చి పర్వత రాజు వద్దకు పంపగా కన్యాదాతలకు బ్రాహ్మణులు వరుని మూడు తరాల ముందు వంశ చరిత్రను వివరించి కన్యను అర్థించి కన్యాదాత తన పూర్వజల మూడు తరాల వంశ చరిత్రను వివరించి కన్యను వరింపులు అని బ్రాహ్మణులను ప్రార్థించిన పిమ్మట లోక కళ్యాణం గూర్చి వరించిచున్నాము అని బ్రాహ్మణులు అంగీకరించినట్లు జరిపిన తంతు భక్తులను ఆకట్టుకుంది. అప్పుడు కన్యాదాత అయిన పర్వత రాజు జగద్రక్షకుడైన భద్రేశ్వరులను పేరుగల శివుని కోసం నా కన్యను ఇచ్చుచున్నాను అని వాగ్దానము చేయగా, కన్యాదాతచే వరపుజ, మధుపర్క విధి నిర్వహించి వరుని కాళ్లు కడిగి కన్యాదానము మహా సంకల్ప పట్టణ పూర్వకంగా జరిపి మంగళాష్టకముల చూర్ణిక పటించి వధూవరులు ఒకరి శిరస్సుపై గుడ జీరక మిశ్రమము (జీలకర బెల్లం) నుంచుకొని సుముహూర్తము జరుపబడిన అనంతరము మాంగల్య ధారణము అక్షతారూపణము తలంబ్రాలు ఇత్యాది భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు సుస్వర మంత్రోచ్చారణ జరుగుతుండగా ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ముఖ్య అర్చకులు చెప్పల వెంకట నాగరాజ శర్మ బేద పాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నరసింహ శర్మ స్మార్త విశారద ఆగమిక ప్రతిష్టాపనచార్య శ గణేశ ఆత్రేయ శర్మ నిర్వహించిన కళ్యాణోత్సవ తంతు భక్తులకు నేత్రోత్సవాన్ని కలిగించింది. ఈ సందర్భముగా ప్రముఖ అద్వైత వేదాంత శాస్త్ర పండితులు వేదరత్న బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ జరిపిన శివ కళ్యాణము వైభవము ప్రవచనము శ్రోతలను అలరింపజేసింది. ప్రకృతి సిద్ధమైన భద్రకాళి దేవస్థాన వాతావరణం ఆలయ ప్రాంగణంలో ఒకవైపు అర్చకులు నిర్వహించే తంతు వేదమంత్రాలు ఇంకోవైపు వేణుగోపాల శర్మ ప్రవచనం పక్కనే చెరువు వలన శుద్ధ తరంగాలతో చెరువుపై నుండి విస్తున్న చల్లని గాలి మీరు ముట్టుకొలిపే విద్యుద్దీపకాంతులు మాటల్లో చెప్పడానికి అందని ఒక దివ్యమైన మధురానుభూతిని భక్తులకు ప్రసాదించింది. ఈ కళ్యాణోత్సవం అనంతరం విందు భోజనం భక్తులందరికీ కల్యాణ ప్రసాదముగా అందజేశారు. కల్యాణోత్సవ వేదిక అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు వివిధ రకాల పూలు మామిడాకులు కొబ్బరి మట్టలు అరటి చెట్టు వాటితో అలంకరణలతో శోభాయమానంగా ఉండటానికి కారణభూతులైన ఆలయ ఈవో శేషు భారతిని భక్తులు ప్రశంసించారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ

మేడ్చల్, మే 12 (నిఘా న్యూస్): ఓటు హక్కు వినియోగించు కుందాం. బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం. అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన, అతి ముఖ్యమైన హక్కు "ఓటు" కుల మత విభేదాలు లేకుండా ధనిక పేద తేడా లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు ఓటు హక్కును కలిగి ఉంటాడు కాబట్టి ప్రతి ఒక్కరు నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొని నిజమైన ప్రజా సేవకులను నాయకులుగా ఎన్నుకొని భవిష్యత్ తరాలకు బంగారు జీవితాలను ప్రసాదించవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఎన్నికలను సెలవు దినంగా చూడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

నేటి పోలింగ్ కు సర్వం సిద్ధం

సిబ్బందికి ఎన్నికల సామాగ్రి అందజేత

పాలకుర్తి, మే 12 (నిఘా న్యూస్): వరంగల్ పార్లమెంట్ ఎన్నికల కోసం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం పరిది ఆరు మండలాల కు సంబంధించి పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ హైస్కూల్ లో ఆదివారం పోలింగ్ సిబ్బంది కి పోలింగ్ సామాగ్రి ని ఈవీఎం ల పంపిణీ చేశారు. పార్లమెంట్ పరిధిలోని పాలకుర్తి సెగ్మెంట్ లో మొత్తం 294 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా తెలిపారు, పీవోలు, ఏపీవోలు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఏ ఆర్వోల పర్యవేక్షణ లో ఈవీఎంలు పోలింగ్ సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి ఇచ్చారు, వాటిని సరి చూసుకున్నాక మధ్యాహ్నం భోజనం అనంతరం రూట్లలో సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు వెళ్లారు ఈ సెగ్మెంట్ పరిధిలోనే మొత్తం ఆరు మండలాలు ఉన్నాయి, పాలకుర్తి మండలం లో పోలింగ్ కేంద్రాలు 60 దేవరుప్పుల మండలంలో పోలింగ్ కేంద్రాలు 41 కొడకండ్ల మండలం లో పోలింగ్ కేంద్రాలు 36 పెద్ద వంగర మండలంలో పోలింగ్ కేంద్రాలు 37 రాయపర్తి మండలంలో పోలింగ్ కేంద్రాలు 52 తొర్రూర్ మండలంలో పోలింగ్ కేంద్రాలు 74 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎన్నికల పర్యవేక్షణ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు, 36o7 సెక్టార్లలో 43 మంది రూట్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు, పోలింగ్ కోసం నియమించబడ్డ సిబ్బంది సంఖ్య మైక్రో అబ్జర్వేర్లు 25 బూతు లెవెల్ ఆఫేశారు. 296 బూతు లెవెల్ సూపర్వైజర్లు 29 పోలింగ్ కోసం కేటాయించిన ఈవీఎంలు బస్సులు 77 కార్లు 45 ఆటోలో 167 వీల్ చైర్లు 170 వాలంటీర్లు 178, మొబ లేజర్స్167, సిబ్బందిని నియమించామని ఎన్నికల అధికారి అన్నారు. అందుకు వాహనాలను సమకూర్చి సాయుధ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలింగ్ కు ఈవీఎంలను సిద్ధం చేస్తారు పోలింగ్ రోజున ఉదయం 5: 30 గంటలకే మాక్ పోలింగ్ లో 50 ఓట్లు పోల్ చేసి సరి చూశాక వాటిని తొలగిస్తారు. సోమవారం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు ఈవీఎంలు ఎక్కడ మొరాయించిన అరగంటలో మార్చేందుకు సెక్టార్ అధికారుల వద్ద రిజర్వులో ఉంచారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి, మే 12 (నిఘా న్యూస్): మెదక్ పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ అన్నారు. మే 13 వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు సంభందించి ఈ రోజు డి అర్ సి (డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్) ల నుండి ఇవిఎం లు వివిధ పోల్లింగ్ సెంటర్లకు వెళ్లనున్న సందర్భంగా సంగారెడ్డి డి అర్ సి సెంటర్, అంబేద్కర్ స్టేడియం, పటాన్ చెర్వు డి అర్ సి సెంటర్, శ్రీ చైతన్య కాలేజ్ రుద్రారం, అందోల్ డి అర్ సి సెంటర్, జే ఎన్ టు యు లను ఎస్పీ ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ వి ఎం లతో పాటు ఎన్నికల విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ ఇస్తూ ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి అవకాశమున్న వెంటనే సంభందిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎట్టి పరిస్తితులల్లోనూ పోలింగ్ అధికారి అనుమతి లేనిది పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లారాదని సిబ్బందికి సూచించారు. రూట్ మొబైలు అధికారులు తమతమ ఏరియాలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పెట్రోలింగ్ చేయాలని సూచించారు.

కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

సెలవు ప్రకటించని కంపెనీలకు ఎన్నికల అధికారి నోటీసు

సంగారెడ్డి, మే 12 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవడం రాష్ట్ర ఎన్నికల చీఫ్ అధికారి ఉద్యోగులకు పరిశ్రమ కార్మికులకు వేతనం తో కూడిన సెలవ్ ప్రకటించింది. సదాశివపేట మండలంలో ఉన్న ఎం అర్ ఎఫ్ పరిశ్రమ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించిందని ఎం అర్ ఎఫ్ పరిశ్రమ జనరల్ మేనేజర్ శిబూ సామ్ ఓ ప్రకటనలో తెలిపారు. పరిశ్రమ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు వేయాలని సూచించారు. ఎం అర్ ఎఫ్ పరిశ్రమ యాజమాన్యంకు సి ఐ టీ యూ ధన్యవాదాలు తెలిపింది.

మూడు రోజుల్లో... 1.42 లక్షల మంది తరలింపు

ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్, మే12 (నిఘా న్యూస్): సార్వత్రిక ఎన్నికల వేళ సంక్రాంతి రికార్డును టీఎస్ఆర్టీసీ బ్రేక్ చేసింది. సంక్రాంతి సీజన్‌తో పోలిస్తే 10శాతానికి పైగా ప్రయాణికులు ఆర్టీసీని వినియోగించుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 1.42 లక్షల మంది ప్రయాణించారని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఇక ఏపీకి 59,800 మంది ప్రయాణించారని తెలిపారు. కాగా, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఏపీ వైపునకు ఇప్పటివరకు 590స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయగా తాజాగా హైదరాబాద్, విజయవాడ రూట్‌లో 140 సర్వీసులను ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ కోసం పెట్టింది.ఆయా బస్సుల్లో దాదాపు 3వేలకుపైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని టీఎస్ఆర్టీసీ కోరింది. అలాగే, హైదరాబాద్ నుంచి జిల్లాలకు 1500ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ నడుపుతోంది. జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులను తిప్పుతోంది. ప్రయాణికుల రద్దీని బట్టి ఎప్పటికప్పుడు బస్సులను అందుబాటులో ఉంచాలని క్షేత్రస్థాయి అధికారులను యాజమాన్యం ఆదేశించింది. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా సొంతూళ్లకు వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రయాణికులను ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ యాజమాన్యం కోరింది.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మరియదాసు మృతి

నందికొండ, మే 12 (నిఘా న్యూస్): పోలీస్ శాఖలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నందికొండ మున్సిపాలిటీకి చెందిన మరియదాసు అనే హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. సాగర్ పోలీస్ స్టేషన్లో కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించిన మరియదాసు అంగడిపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్ళాడు. శనివారం రాత్రి అంగడిపేట వద్ద రోడ్డుపై విధులు నిర్వహిస్తున్న సమయంలో లారి అతని మీద నుంచి దూసుకుని పోవటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే హెడ్ కానిస్టేబుల్ మరియదాసు అంత్య క్రియలు ఆదివారం సాయంత్రం పైలాన్ కాలనీ స్మశాన వాటికలో పూర్తయ్యాయి. విధి నిర్వహణలో మరణించిన అతని అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల సందర్భంగా అధికారులు అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ అంత్యక్రియలలో టీపీసీసీ సెక్రెటరీ కర్నాటి లింగారెడ్డి, స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ మందా రఘువీర్, కాంగ్రెస్ నాయకులు, మద్దుకూరి రాంబాబు, పయర్ధ బాబురావు,గుంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దేవుళ్ల చుట్టూ కిషన్ రెడ్డి ప్రదక్షిణలు

పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

అంబర్ పేట, మే 12 (నిఘా న్యూస్): సికింద్రాబాద్ నియోజక వర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ఉదయం పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబర్ పేట మహంకాళి, శంకర్ మట్ దేవాలయాలతో పాటు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఆయనకు బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దేవాలయాలను సందర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నుండి బలమైన అభ్యర్థులు బరిలో ఉండడంతో బిజెపి అభ్యర్థి దేవాలయాలను సందర్శించి పూజల్లో నిమగ్నమవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికలకు ముందే సిరా చుక్క

- డబ్బులు ఇచ్చి ఓటు వేయకుండా కట్టడి
- సోషల్ విరీడియాలో ప్రచార దుమారం
- సీరియస్‌గా స్పందించిన ఎన్నికల అధికారి
- అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

అమరావతి, మే 12 (నిఘా న్యూస్): కొందరు కొత్త తరహా రాజకీయ మోసాలకు తెరలేపారు. డబ్బులు ఇచ్చి ఓటేయకుండా ముందే వేలుపై సిరా గుర్తు పెట్టిస్తున్నారన్న ప్రచారం ఎపి రాజకీయాల్లో కలకలం రేపింది. దీనిపై ఫిర్యాదులు కూడా అందాయి. ఇతర సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ విరీనా హెచ్చరించారు. ఓటర్ల వేళ్లపై చెరగని సిరాతో మార్కు చేస్తున్నట్లు సోషల్ విరీడియాలో ప్రచారం జరుగుతోందని అలా చేయడం సరికాదన్నారు. భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే చెరగని సిరా ఉంటుందని అన్నారు. ఒకవేళ ఇతర సిరాలతో ఓటర్ల వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వేళ ఎవరు నిబంధనలు ఉల్లంఘించిన ఏమాత్రం సహించబోము అని గట్టి హెచ్చరిక చేశారు.

ఎన్నికల సిరాపై సోషల్ విరీడియాలో వస్తున్న వదంతులపై సీఈఓ ముఖేష్ కుమార్ విరీనా స్పష్టత ఇచ్చారు. ఎలక్షన్ ఇంక్ భారత ప్రభుత్వం దగ్గర మాత్రమే ఉంటుందని ఇతరుల దగ్గర ఉండే ప్రసక్తే లేదని చెప్పారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉండటంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఏదైనా సమస్య వస్తే అదనంగా ఇవిఎంలు రెడీగా ఉన్నాయని విరీనా చెప్పారు. వాస్తవానికి ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ఓటరు వేలిపై సిరా వేస్తారు. దొంగ ఓట్లకు చెక్ పెట్టేలా ఒకసారి ఓటు వేసిన ఓటరు మరోసారి ఓటు వేయకుండా ఉండేందుకు సిరా మార్క్ వేస్తారు. అయితే, కొంతమంది ఓటర్ల వేళ్లపై ఇంటి దగ్గరే సిరా ముందుగానే మార్క్ చేసి ఓటు వేయకుండా చేస్తున్నారంటూ సోషల్ విరీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది.. ఈ విషయం ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో ఎన్నికల సంఘం స్పందించింది. అలాంటి సిరా ఎన్నికల సంఘం దగ్గర మాత్రమే ఉంటుందని వేరే వ్యక్తుల దగ్గర ఉండదని ముఖేష్ విరీనా తెలిపారు. అలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలాఉంటే.. ఏపీలో ఎన్నికలకు సర్వం సిద్ధమైంది.. ఇప్పటికే.. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. సాయంత్రం నాటికి సిబ్బంది కేంద్రాలకు చేరుకోనున్నారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

అంబర్ పేటలో పంచుడు లొల్లి

నేతల జేబుల్లోకి బూత్ కమిటీ పాడుపు గ్రూపులకు ఇవ్వాల్సిన డబ్బులు నిరాశలో క్షేత్ర స్థాయి కార్యకర్తలు

అంబర్ పేట్, మే 12(నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికల సందర్భంగా అంబర్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీలో డబ్బుల పంపిణీ గొడవ యధావిధిగా కొనసాగుతూనే ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన రేవంత్ రెడ్డి రోడ్ షో కు డివిజన్ లోని మురికివాడ బస్తీల నుంచి ద్వితీయ శ్రేణి నాయకులు తీసుకెళ్లిన పేద మహిళలకు డబ్బులు అందలేదు.ఒక్కో మహిళకు మూడు వందల చొప్పున చెల్లిస్తామని తీసుకెళ్లి ద్వితీయ శ్రేణి నాయకులు వారికి మొండి చేయి చూపించారు. దీనిపై పెద్ద ఎత్తున గొడవ జరిగి చర్చనీయాంశ మైంది. ఇది మరవక ముందే డివిజన్ కు సంబంధించి ఎన్నికల పోలింగ్ సందర్భంగా బూత్ కమిటీలకు కాంగ్రెస్ అధిష్టానం వర్గం డబ్బులు పంపించింది. అయితే డివిజన్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న నాయకులు బూత్ కమిటీలకు డబ్బులను సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. సదరు నేతలు అధిష్టానం పంపిన డబ్బుల్లో సగం డబ్బులను జేబులో వేసుకొని కొద్ది మొత్తమే బూత్ కమిటీ సభ్యులకు పంపిణీ చేసినట్లు తెలిసింది. దీనిపై క్షేత్రస్థాయి కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మహిళా పొదుపు సంఘాలకు, బస్తీ కమిటీలకు, కుల సంఘాలకు కాంగ్రెస్ అధిష్టాన వర్గం పంపించిన డబ్బులను కూడా డివిజన్ నేతలు స్వాహా చేసిన తెలిసింది. ఈ పరిస్థితి చూస్తుంటే అంబర్ పేట డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల పవనాలు వీచే అవకాశం ఉంది.

విశాఖ బీచ్‌లో నగదు స్వాధీనం

విశాఖపట్నం, మే 12(నిఘా న్యూస్): ఎన్నికలవేళ ఓటర్లకు భారీగా నగదు పంపిణీ చేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ఎక్కడా వెనకాడడం లేదు. ఆదివారం విశాఖ బీచ్ రోడ్ లో తరలిస్తున్న కోటిన్నర నగదును స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బీచ్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తున్న ప్పుడు ఈ భారీ నగదు పట్టుబడింది.ఈ నగదు ఏ పార్టీకి చెందిన అభ్యర్థితో పోలీసులు ఇంకా వెల్లడించలేదు. వివరాలు సేకరిస్తున్నారు.

ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

డాక్టర్ అని బోర్డులు పెట్టరాదు

గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల

తల్లాడ, మే 12 (నిఘా న్యూస్): గ్రామీణ వైద్యులు ఎవరు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారితో కలిసి జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల భయపడాల్సిన పని లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బోర్డులపై డాక్టర్ అనే పదం ఎక్కడ పెట్టరాదని,అలాగే ఆసుపత్రి లాగా బెడ్లు వేసి నడిపించ రాదని గ్రామీణ వైద్యులకు సూచించారు. అత్యధిక మోతాదు కలిగిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లతో రోగులకు మందులు రాయడం లాంటి పనులు చేయవద్దన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రాథమిక వైద్యం మాత్రమే చేసి ఏదైనా రోగికి తీవ్రత అధికంగా ఉంటే సంబంధిత ఆసుపత్రికి సిఫారసు చేయాలే కానీ అన్నీ తానై వైద్యం చేసి అబాసపాలు కావద్దన్నారు. పెద్ద ఆసుపత్రుల నుండి క్వాలిఫైడ్ డాక్టర్లు సూచించిన మందులను వాడే విధానాలను రోగులకు తెలియజేసి అక్కడ సూచించిన ఇంజక్షన్లు మాత్రమే చేయాలని తెలిపారు. గ్రామీణ వైద్యులకు ప్రతినెల నిర్వహించే మండల సమావేశాలలో క్వాలిఫై డాక్టర్లచే శిక్షణ ఇప్పిస్తున్నామని, ప్రతి గ్రామీణ వైద్యుడు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని చెప్పడం జరిగిందన్నారు. సంఘం నీవనిబంధనలకు కట్టుబడి ప్రతి గ్రామీణ వైద్యుడు పనిచేయాలని అలా కాకుండా ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే సంఘం బాధ్యత వహించదని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలలో ప్రతి గ్రామీణ వైద్యుడు భాగస్వాములై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

ఓటు హక్కు భారం కాదు బాధ్యత

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా

కొత్తగూడెం, మే 12(నిఘా న్యూస్): జిల్లాలో జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100 శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో మే 13 సోమవారం ఉదయం 7 గంటల నుంచి 4గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు.

సెంట్రల్ యూనివర్సిటీలో... ఫుట్ బాల్ ఆడిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ యూనివర్సిటీలో ఫుట్ బాల్ టిమ్ తో రేవంత్ రెడ్డి

శేరిలింగంపల్లి మే 12 (నిఘా న్యూస్): గత కొద్ది రోజులు ఆ నిత్యం ఎన్నికల ప్రచారంతో బిజీ బిజీగా గడిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం విద్యార్థులతో కలిసి ఫుట్ బాల్ ఆడారు రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ టిఎమ్ఆర్ ఐఈఎస్ ప్రెసిడెంట్ ఫహీం ఖురేషి హెచ్ సియూ ఎన్ఎస్ యుఐ యూనిట్ హెచ్సియూ విద్యార్థులు ఫుట్ బాల్ ఆడారు. ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కి సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు హర్కర్ వేణుగోపాల్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏంఏ ఫాహిం టీ.శాటి సీఈవో వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రధాని మోదీ నామినేషన్

వారణాసి, మే 12 (నిఘా న్యూస్): ప్రధాని మోదీ మే 14వ తేదీన వారణాసి నుంచి నామినేషన్ వేయనున్నారు. అయితే మోదీ నామినేషన్ వేస్తున్న ముహూర్తంపై చర్చ జరుగుతోంది. పుష్య నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ శంకుస్థాపనకు ముహూర్తం పెట్టిన పండిట్ జ్ఞానేశ్వర్ శాస్త్రి ద్రవిడ్ మోదీ నామినేషన్ కు ముహూర్తం పెట్టారు. మే 14న దివ్యమైన ముహూర్తం ఉందని చెప్పారు.

బైక్ పేలి 10 మందికి గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం

చార్మినార్, మే 12 (నిఘా న్యూస్): హైదరాబాద్లో బైక్ పేలి 10 మందికి గాయాలు అయ్యాయి. మొఘల్ పురా వద్ద రోడ్డుపై వెళ్తుండగా పెట్రోల్ ట్యాంక్ నుంచి మంటలు వచ్చాయి. వెంటనే బైక్పై ఉన్న వ్యక్తి వాహనాన్ని పక్కకు నిలిపాడు. మంటలు ఆర్పుతుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com